

# అనుమానాస్పద స్థితిలో యువతి మృతి

2లో...

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 17
సంచిక : 109
పేజీలు : 3

బుధవారం, జనవరి 07, 2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

: మీరు వాడుతున్న సబ్బులు, నూనెలు,టి పొడి,ఎలక్ట్రికల్ సామాను అసలైనవేనా.. ఇది తెలిస్తే మీరు షాక్ అవ్వడం పక్కా.ఎందు కంటే నగరం లో ఒకప్పుడు మంచి పేరున్న అజీజ్ గల్లీ అడ్డా చేసుకున్న కొంతమంది అక్రమార్కులు చేష్ట లు తో వామ్మో అజీజ్ గల్లీ అనే వరకు వచ్చింది.



# వామ్మో అజీజ్ గల్లీ




- రూ. కోట్ల రూపాయల టోకరా బిజినెస్

**టీ మీడియా,జనవరి 6, ఖమ్మం బ్యూరో**

**ఖమ్మం నగరంలో**

నకిలీ వస్తువుల బెడద తీవ్రమవుతోంది. ప్రతిరోజు లక్షల విలువైన నకిలీ సబ్బులు, కొబ్బరి నూనె, టీ పొడి వంటి బ్రాండెడ్ వస్తువులను ఎటువంటి బిల్లులు ఇవ్వకుండా,జి ఎస్టీ లైసెన్స్ కూడా మైసూర్ లేకుండా,శాండిల్, పారాషఉట్, రెడ్ లేబుల్ వంటి ప్రముఖ బ్రాండ్ల పేరుతో మోసం చేస్తున్నరు. ఇటువంటి వాటికి కేంద్రం గ కొంతమంది నగరం లోని అజీజ్ గల్లీ కేంద్రం గ మారింది.రాజాస్తాన్ నుండి వలస వచ్చిన వారి కి తోడుగా తెలుగు రాష్ట్రాలు కు చెందిన కొంత మంది తొడయ్యరు.. ఏదీ నకిలీయో ఏదీ అసలు అనేది అంతుపట్టకుండ వినియోగ దారులు ను మోసం చేస్తున్నారు. తక్కువ ధరకు అమాయకులైన వినియోగదారులకు అంటగడుతూ కేటుగాళ్లు మోసం చేస్తున్నారు.

**జిల్లా వ్యాపితంగ సరఫరా**

పట్టణంలోని వివిధ ప్రాంతాల్ తో పాటు, జిల్లా వ్యాపితంగా మినీ వ్యాన్‌లో నకిలీ సరుకులు విక్రయిస్తున్నారు. ఇందుకు ప్రత్యేకంగా

## అంత నకిలీనే

యంత్రాంగం కూడా ఉంది.

**హైద్రాబాద్ లో తయారీ**

హైదరాబాద్ బేగంపేట నుండి నకిలీ వస్తువులను వివిధ ప్రాంతాలకు తరలిస్తున్నట్లుగా పోలీసులుఅనుమానిస్తున్నారు.

**అనుమతి లేని గౌడాన్లు**

నగరం నలు వైపులా నకిలీ సరుకులు గౌడాన్లు అనుమతి లేకుండా ఏర్పాటు చేసారు.మామిళ్ల గూడెం లోని పోస్టల్ కాల ని ఎదుట ఉన్న సొంత ఇంటి ని నకిలీ టి పొడి గౌడాన్ గ మార్చారు.ఈ నిర్మాణం



మిగతా 3లో

# చైనా మాంజాపై ఉక్కుపాదం

-విక్రయించినా,నిల్వ ఉంచినా క్రిమినల్ కేసులు

- ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్

**టీ మీడియా,జనవరి6,భద్రాచలం:**సంక్రాంతి పండుగ వేళ నిషేధిత చైనీస్ మాంజా విక్రయాలు,వాడకంపై కఠిన చర్యలు తీసుకొనబడుతాయని భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మంగళవారం ఒక ప్రకటనను విడుదల చేశారు.పక్షుల స్వేచ్ఛకు,అమాయక వాహనదారుల ప్రాణాలకు ముప్పుగా పరిణమిస్తున్న ఈ ప్రమాదకరమైన మాంజాను ఎవరైనా రహస్యంగా విక్రయించినా,నిల్వ ఉంచినా ఉపేక్షించే ప్రసక్తే లేదని అన్నారు.నిబంధనలు అతిక్రమించిన వారిపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.పండుగ పూట గాలిపటాలు ఎగురవేయడం సంప్రదాయమే అయినప్పటికీ,అది ఇతరుల ప్రాణాలకు ముప్పుగా



మిగతా 3లో

# పంచాయతీల నిర్వహణ మెరుగుపడాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**టీ మీడియా,జనవరి6, వేంసూరు:**జిల్లాలో గ్రామ పంచాయతీ ల నిర్వహణ మెరుగుపడాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.మంగవారం వేంసూరు మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, మండల పరిధిలో ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ తో కలిసి మండల అధికారులతో సమీక్షంచారు.భూ భారతి రెవెన్యూ దరఖాస్తుల పరిష్కారం, సాదాబైనామా పెండింగ్ అప్లికేషన్లు, కుల ధృవీకరణ ప్రతాలు, మీ సేవా సర్టిఫికేట్ లు, మండల విద్యాలయాలు, ఇందిరమ్మ ఇళ్ల పురోగతి, ఇజిఎస్ పనులు, రుణాల మంజూరు, యూరియా పంపిణీ, ప్రాథమిక వైద్యశాలలో మహిళ సాధారణ ప్రసవాల పెంపు, పంచాయతీ నిర్వహణ మెరుగు పడాలని, ప్రతి రోజు పారిశుద్ధ్య పనులు, చెత్త సేకరణ జరిగేలాగా పర్యవేక్షంచాలని, గ్రామాల నిర్వహణ పనులకు ట్యాక్స్ లను సకాలంలో వసూలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.రెండవ దశ ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలులో పదాలు చదివే సామర్థ్యం ఉన్న పిల్లలు వ్యాఖ్యలు చదివేలా, అక్షరాలను చదివే పిల్లలు పదాలు చదివేలా సామర్థ్య పెంపుకు ఉపాధ్యాయులు కృషి చేసే విధంగా మండల విద్య అధికారులు పర్యవేక్షంచాలని అన్నారు. ప్రతి రోజు ఒక గంట సమయం రీడింగ్ కోసం కేటాయించాలని, ఆంగ్ల భాష ఫోనెటిక్స్ బేసిక్ గా ఆ పదాన్ని ఆ శబ్దం ఎందుకు వస్తుందో ఫోనెటిక్స్ తో నేర్పించాలని తెలిపారు. మండలంలో యూరియా పంపిణీ కి పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని, యూరియా కోసం



రైతులు ఏ సమయంలో రావాలో వారికి ముందస్తుగానే సమాచారం అందిస్తూ కూపన్లు కూడా జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు. రైతులు ఎవరు ప్రస్తుత అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయకుండా అధికారులు అవగాహన కల్పించాలన్నారు.

హౌసింగ్ శాఖ మంత్రివర్యులు ఖమ్మం జిల్లా నుంచి ఉన్నారని, రాష్ట్రంలో ప్రథమంగా మన జిల్లా పరిధిలో అత్యధికంగా ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని అన్నారు. వేంసూరు మండలంలో 616 ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన వాటిలో ఇండ్లు స్లాబ్ పూర్తి చేసుకొని ఉన్నాయని, గ్రామీణ ప్రాంత అభివృద్ధి లో భాగంగా 237 ఇండ్లకు రుణాలు కల్పించినట్లు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో గర్భినులకు సాధారణ ప్రసవాలు పెంచే విధంగా వైద్యాధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు.అనంతరం మండల పలు శాఖ అధికారులతో కలెక్టర్ చర్చించి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రంలో వేంసూరు తహసీల్దారు జె. మానిక్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.



## దళిత సర్పంచ్ ల ఆత్మీయ సమ్మేళనం

### పాల్గొన్న గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల

**టీ మీడియా,జనవరి6,ఖమ్మం:** జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన దళిత సర్పంచ్ ల ఆత్మీయ సమ్మేళనం జిల్లా యస్.సి.సెల్ అధ్యక్షులు బోడ్డు బోందయ్య అధ్వర్యంలో నిర్వహించారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ పాల్గొన్నారు..ఈ సందర్భంగా రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ అబశ్రీశ్రీఅబశ్రీశ్రీనూతనంగా ఎన్నికైన సర్పంచులు,ఉప సర్పంచ్ లు,మరియు వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు..అబశ్రీశ్రీఅబశ్రీశ్రీసర్పంచ్ లు అబశ్రీశ్రీఅందరూ తమ విధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని సర్పంచులు ఉప సర్పంచులు మరియు వార్డు సభ్యుల పరస్పర సహకారంతో గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని సూచించారు..సర్పంచులు హుందాగా వ్యవహరించాలని,అబశ్రీశ్రీపార్టీలకు అతీతంగా అబశ్రీశ్రీ ప్రతి ఒక్కరిని కలుపుకొని వెళ్లాలని గ్రామ అభివృద్ధిలో అందరినీ భాగస్వామ్యం చేయాలని చెప్పారు.. ఇదే ఉత్సాహంతో రాబోయే మున్సిపల్ మరియు ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో కూడా ఇంతకంటే మంచి ఫలితాలను సాధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారికి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారికి,రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి, బహుమతిగా అందించాలని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు..



## ఇందిరమ్మఇండ్లను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

**టీ మీడియా,జనవరి06, సింగరేణి (కారేపల్లి):** కారేపల్లి మండలం రేగులగూడెం గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను సర్పంచ్ ఈసం మోతీవీరస్వామి, జిల్లా కాంగ్రెసు నాయకులు అడ్డగొడ ఐలయ్యలు మంగళవారం పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో మాట్లాడారు.ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. బిల్లు చెల్లింపులో ఎలాంటి ఇబ్బందులు ఉన్న తెలియజేయాలని కోరారు. సమస్యలను వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ దృష్టికి తీసుకవెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గ్రామపంచాయతీలో పేదలు బాధపడాల్సిన అవసరం లేదని, అర్హులుంటే వారికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు ఎమ్మెల్యే హామి ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బొర్ర స్వామి, ఇర్ప నర్సింహరావు, చేవుల భద్రయ్య, నల్లబోతు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## గాదెపాడులో త్రాగునీటి ఎద్దటి నివారణకు చర్యలు

**టీ మీడియా,జనవరి06, సింగరేణి (కారేపల్లి):** కారేపల్లి మండలం గాదెపాడులో వేసవీ త్రాగునీటి ఎద్దటి నివారణకు ముందస్తు చర్యలు చేపట్టుతున్నట్లు సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్ తెలిపారు. మంగళవారం గాదెపాడులో మంచినీటి సరఫరా పైప్ లైన్ నిర్మాణ పనులు సర్పంచ్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీలో సమస్యలపై దృష్టి పెట్టి వాటి పరిష్కారంకు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సహకారంతో కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకం ఉంచి గెలిపించిన ప్రజలకు తన నిత్యం అందుబాటులో ఉంటూ సేవ చేస్తానన్నారు.



# అనుమానాస్పద స్థితిలో యువతి మృతి

### -దర్యాప్తు చేపట్టిన మీర్ పేట్ పోలీసులు

**టి మీడియా , జనవరి6 ,పినపాక:**అనుమానాస్పద స్థితిలో హైదరాబాదులోని ఎల్బీనగర్ మీర్ పేట్ లో గల ఓ ప్రైవేటు వసతి గృహంలో యువతి మృతి చెందిన సంఘటన ఈ నెల 4వ తేదీ ఆదివారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం అశ్వాపురం మండల కేంద్రానికి చెందిన కనుకు సరస్వతి (21) అనే యువతి ఏడాది నుండి కంప్యూటర్లో కోచింగ్ తీసుకునేందుకు హైదరాబాద్ వెళ్లినట్లు కుటుంబీకులు తెలిపారు. అదేవిధంగా ఓ రెండు నెలల నుండి ఓ ప్రైవేట్ కాల్ సెంటర్లో పనిచేస్తున్నట్లు కూడా తెలిపారు. ఈ క్రమంలో మృతురాలుకి అశ్వాపురం మండల కేంద్రంలో కిరాణా షాప్ నిర్వహించుకుంటున్న పాలడుగు పుల్లయ్య కుమారుడైన పాలడుగు నందకిషోర్ అనే యువకుడితో ప్రేమలో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఆదివారం కూడా వారిద్దరి మధ్యన చరవాణిలో కొన్ని సంభాషణలు జరిగినట్లు విశ్వాసనీయ వర్గాల సమాచారం. ఆ సంభాషణలో సదరు యువకుడు మాట్లాడిన మాటలకు మనస్థాపానికి గురైన యువతి ఉరేసుకుని మృతి చెందిందని ఆరోపిస్తూ మంగళవారం మృతురాలి



తల్లిదండ్రులతో పాటు బంధువులు అశ్వాపురం మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి ప్రధాన రహదారిపై ఆందోళనకు దిగారు. సుమారు అరగంట పాటు ఆందోళన కొనసాగించారు. ఆందోళన చేస్తున్న వద్దకు అశ్వాపురం ఎస్సై రాజేష్ సిబ్బందితో వచ్చి ఆందోళకారులకు నచ్చజెప్పి విరమింప చేశారు. రోడ్డుపై ఆందోళన విరమించిన అనంతరం మృతురాలి బంధువులతో పాటు కుటుంబీకులు బాధితులుగా ఆరోపిస్తున్న యువకుడి ఇంటిముందు టెంటు వేసి మృతదేహంతో సహా ఆందోళన చేపట్టారు. మృతురాలి కుటుంబానికి న్యాయం జరిగే వరకు ఆందోళన కొనసాగిస్తామని మృతురాలి బంధువులు పట్టుబట్టి కూర్చున్నారు. మీర్ పేట్ పోలీసులు కేసు నమోదు చేసి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించారు.

**పరిష్కారం చేసిన పెద్ద మనుషులు :**

యువతి మృతదేహంతో సుమారు నాలుగు గంటల పాటు కుటుంబ సభ్యులు బంధువులు యువకుడి ఇంటి ముందు ఆందోళన నిర్వహించారు స్థానికంగా ఉన్న కొందరు పెద్ద మనుషులు నచ్చే విధంగా హామీ ఇచ్చేలా ఏర్పాటు చేసి ఒప్పందాలు కుదుర్చుకోవడంతో ఆందోళనను విరమించారు.



## అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

### -ఇన్స్పెక్టర్ ఉస్మాన్ షరీఫ్

**టీ మీడియా,జనవరి6,రఘునాథపాలెం:** రఘునాథపాలెం పోలీసుల ఆధ్వర్యంలో కోయచిలక క్రాస్ రోడ్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా ఆటో లో వస్తున్న వారు పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించగా ఆటోను వెంబడించి ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకోని విచారించగా మూడు రోజుల క్రితం న రేగులచిలక గ్రామ పరిధిలో తెల్లబోయిన రాంబాబు ఇంటిలో మధ్యాహ్నం సమయంలో ముందస్తు పదకం ప్రకారం ముదిగొండ మండలం, ముత్తారం గ్రామానికిన్ చెందిన లంజపల్లి శేకర్, రేగులచేలక గ్రామానికి చెందిన జంగా వెంకన్న ,కోయచేలక గ్రామానికి చెందిన కొరకొప్పుల నవీన్ అనుముగ్గురు వ్యక్తులు రాంబాబు ఇంటికి వెళ్లి తలుపులు పగలగొట్టి ఇంటిలోకి వెళ్లి బీరువా పగలగొట్టి అందులోని రూ.7,30,740/- లక్షల విలువ గల 114 గ్రాముల బరువు గల బంగారపు వస్తువులు దొంగిలించగా , వారి వద్ద నుండి ఈ రోజు 7,30,740 లక్షల విలువగల బంగారు నగలు, ఒక ఆటో ని స్వాధీనం చేసుకొనిలి నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కి పంపారు. కేసుని ఛేదించడంలో కీలకంగా వ్యవహరించిన రఘునాథపాలెం ఇన్స్పెక్టర్ .ఉస్మాన్ షరీఫ్ ని, ఎస్ ఐ లు నరేష్ , తేజేశ్వర్ రెడ్డి , సిబ్బంది వా.రవి కుమార్, సంజీవ్ కుమార్), శ్రీనివాసులు, పోలీస్ స్టేషన్ సిబ్బందిని సి పి సునీల్ దత్తు , ఎస్.వి.రమణమూర్తి ఎ సి పి ఖమ్మం టౌన్ అభినందించారు.

## పటిక, బెల్లం పట్టివేత

**టి మీడియా , జనవరి6 ,టేకులపల్లి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలో పోలీసులు భారీగా పటిక, బెల్లం స్వాధీనం చేసుకున్నారు. మండలంలోని లచ్య తండ గ్రామానికి చెందిన ఓ మహిళ నాటుసారా అమ్ముతుందనే సమాచారం మేరకు కొత్తగూడెం ఎక్సైజ్ సిబ్బంది తనిఖీలు చేశారు. ఈ మేరకు టాస్క్ఫోర్స్ ఎస్ఐ గౌతమ్ వివరాలను వెల్లడించారు.లచ్య తండ గ్రామానికి చెందిన జర్పుల సరోజ వద్ద 180 కిలోల బెల్లం, 50 పటిక, లీటర్ల నాటు సారాను స్వాధీన చేసుకున్నట్ల తెలిపారు. నాటుసారా తయారీకి వాడిన 100 లీటర్ల పానకాన్ని సంఘటన స్థలంలోనే ధ్వంసం చేసి నిందితురాలిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో ఎక్సైజ్ సిబ్బంది హబీబ్ పాషా, గురవయ్య, సుమంత్, రమేష్, పార్థసారథి పాల్గొన్నారు.






## విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం ప్రజా బాట

### 20 స్తంభాల కోసం సర్పంచ్ సదర్ లాల్ వినతి

**టీ మీడియా ,జనవరి6 , అశ్వాపురం :** ఈరోజు అశ్వాపురం గ్రామపంచాయతీ పరిధిలోని చవిటిగూడెంలో జరిగిన క్షత్ర స్థాయిలో విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం ప్రజా బాట కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మణుగూరు డివిజనల్ విద్యుత్ శాఖ ఏ.డి కి సర్పంచ్ బానోత్ సదర్ లాల్ 20 నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలి అని మెమోరాండంతో ఏ.డి ఉమామహేశ్వరరావుని కోరినారు.

ఈ యొక్క కార్యక్రమంలో ఉప సర్పంచ్ తుళ్లూరి ప్రకాశ్ రావు,5వ వార్డు సభ్యులు కోర్సాముత్తమ్మ, 6వవార్డుసభ్యులు నూకల లింగయ్య, తడబోయిన వెంకటేశ్వర్లు, ఇలాసాగరపు కోటేశ్వరరావు, నక్కన బోయిన శ్రీనివాస్, నక్కనబోయిన శ్రీను, బోళ్ళ రమణయ్య,దాసరి భిక్షం,బద్దం వెంకట రెడ్డి,వలబోజు మురళీకృష్ణ,మల్లెం కరుణ్,పల్లా శ్రీనివాస్ రెడ్డి, ఏ.ఈ మణిదీప్, లైన్ ఇన్స్పెక్టర్ పెద్దిరాజ్, అసిస్టెంట్ లైన్ మెన్ శ్రీనివాసరావు,శ్రీనివాస్,కృష్ణ మరియు చవిటిగూడెం గ్రామస్తులు పాల్గొన్నారు.

## సంతానోత్పత్తి శిబిరం

### సర్పంచ్ పుచ్చకాయల శ్రీదేవికమలాకర్

**టి మీడియా, జనవరి6 , ఖమ్మం రూరల్:** ఖమ్మం రూరల్ మండలంలోని గూడూరు పాడులో పశు వైద్యశాఖ ఆధ్వర్యంలో పశు సంతానోత్పత్తిపై సోమవారం శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ పుచ్చకాయల శ్రీదేవి కమలాకర్ హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పశు సంతానోత్పత్తి వలన కలిగే లాభాలను వెటర్నరీ డాక్టర్ జగ్గులాల్ వివరించారు. అనంతరం పశువులకు గర్భకోశ పరీక్షలు నిర్వహించి, ఉచితంగా ముందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్రులు, సూపర్వైజర ? నాగేశ్వరరావు, వీరబాబు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.






## పాఠశాలలో మాక్ పార్లమెంట్

**టి మీడియా, జనవరి6, కోదాడ**

కోదాడ పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం మాక్ పార్లమెంట్ సమావేశాలు నిర్వహించారు. ఇందులో భాగంగా లోక్ సభ సమావేశాల్లో దేశంలోని సమస్యలపై చర్చించడం, బిల్లులు ప్రవేశపెట్టడం, ఆమోదించడంతో పాటు ప్రశ్నోత్తరాల సమయంలో ప్రధానమంత్రి, మంత్రులు, ప్రతిపక్ష నాయకుల విమర్శలతో చఅబశ్రీశ్రీర్చఅబశ్రీశ్రీ వాడి వేడిగా జరిగింది. ప్రధానమంత్రి, స్పీకర్, మంత్రులు, ప్రతిపక్ష నాయకుల వేషధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఎంఈఓ సలీం షరీఫ్ మాట్లాడుతూ విద్యార్థులకు చట్టసభలపై అవగాహన కలిగించేందుకు ఇటువంటి కార్యక్రమం చేపట్టినఅబశ్రీశ్రీట్లు తెలిపారు. సమకాలీన సమస్యలపై విద్యార్థులకు అవగతం కలుగుతుందని, విమర్శలు, ప్రతి విమర్శలతో మేధాశక్తి పెంపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు లింగయ్య, ఉపాధ్యాయులు కరుణ, రవి, బడుగుల సైదులు పాల్గొన్నారు.




## విద్యుత్ సమస్యల పరిష్కారానికే ప్రజా బాట

**టి మీడియా , జనవరి6 ,టేకులపల్లి :** ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యల పరిష్కారానికి నిర్వఅబశ్రీశ్రీహించే ప్రజా బాట కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని డివిజనల్ ఇంజినీరింగ్ ఆపరేషన్ కొత్తగూడెం రంగస్వామి అన్నారు. టేకులపల్లి మండలంలోని బేతంపూడి గ్రామంలో మంగళవారం ప్రజాబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం 1912 టోల్ ఫ్రీ నంబర్‌కు సంప్రదించవచ్చన్నారు. ఓల్టేజ్ సమస్యలు, లూస్ వైర్లు, విద్యుత్ సరఫరాలో అంతరాయం, బిల్లులు ఎక్కువగా లేదా తక్కువగా రావడం, ట్రాన్స్‌ఫార్మర్లలో లోపాలు, కరెంట్ వైర్లపై ఉన్న చెట్ల కొమ్మలు తొలఅబశ్రీశ్రీగించఅబశ్రీశ్రీడం, ఇండ్లపై నుంచి వెళ్తున్న 11 కేవీ లైన్లు, రహదారికి అడ్డంగా ఉన్న విద్యుత్ స్థంభాల సమస్యలపై వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి తక్షణమే పరిష్కరిస్తామని తెలిపారు. ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రజా బాట వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగ పఅబశ్రీశ్రీడుతాయఅబశ్రీశ్రీన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ ఇంజినీరింగ్ టెక్నికల్ సేఫ్టీ ఆఫీసర్ కృష్ణ, అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీరింగ్ లక్ష్మదేవిపల్లి రఘురామయ్య, టేకులపల్లి అసిస్టెంట్ ఇంజినీర్ హాట్కర్ దేవా, సబ్ ఇంజినీర్ ప్రసాద్ పాల్గొన్నారు.

## కాలనీకి పోలింగ్ బూత్ మంజూరు

### కృతజ్ఞతలు తెలిపిన కాలనీవాసుల

**టి మీడియా , జనవరి6 ,ఖమ్మం రూరల్:** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి 23వ డివిజన్ లోని ఇందిరమ్మ కాలనీలో ఎట్టకేలకు పోలింగ్ బూత్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ లభించింది. ఈ కాలనీకి పోలింగ్ బూత్ అందుబాటులో లేకపోవడంతో అనేక ఎన్నికల్లో సగానికి సగం ఓటర్లు తఅబశ్రీశ్రీమ ఓటు హక్కు వినియోగించుకోలేని పరిస్థితి నెలకొంది. స్పందించిన మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత ఎన్నికల అధికారులు కాలనీ వాసులందరినీ ఒకే డివిజన్ పరిధిలోకి తీసుకురావడంతో పాటు ఇందిరమ్మ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోలింగ్ బూత్ ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. దీంతో తొలిసారిగా కాలనీవాసులు ఇతర ప్రాంతాలకు వెళ్లి ఓటు హక్కు వినియోగించుకోకుండా తమ కాలనీలోనే ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. వృద్ధులు, దివ్యాంగులు, రోగగ్రఅబశ్రీశ్రీస్త ఓటర్ల దీనస్థితిని తెలియజేసిన నమస్తే తెలంగాణ దినపత్రిక కఅబశ్రీశ్రీథఅబశ్రీశ్రీనాలఅబశ్రీశ్రీను మున్సిపల్, జిల్లాస్థాయి రాజకీయ ప్రతినిధుల సమావేశంలో ఆయా పార్టీలకు చెందిన నాయకులు ప్రస్తావించారు. నమస్తే తెలంగాణ చొరవకు అంతా కృతజ్ఞతలు తెలిపారు.

# 104 ఉద్యోగుల కొవ్వొత్తుల ర్యాలీ



**టీ.మీడియా,జనవరి6,చింతూరు:**104 ఎం ఎం యు భవ్య హెల్త్ కేర్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ గత ఏడు నెలల నుండి 1ఉ4 ఉద్యోగుల పై అనేక వేధింపులకు గురి చేస్తుందని గత అరబిందో సంస్థ 1ఉ4 ఉద్యోగులకు శబరి నెలలో చెల్లించిన జీతాలలో ప్రతి ఉద్యోగికి 500 నుండి 2000 వరకు కోతలు విధించిందని అనేక సంవత్సరాల నుండి అమలులో ఉన్న 15 క్యాజువల్ లీవులను పూర్తిగా రద్దు చేసిందని బఫర్ సిబ్బందిని తొలగించిందని మంగళవారం రాత్రి చింతూరు మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ మాట్లాడుతూ చెల్లించిన శబరినెల వేతనాలను ప్రతి ఉద్యోగికి కొనసాగించాలని ఇప్పటి వరకు తగ్గించిన వేతనాలను బకాయిలతో చెల్లించాలని 14 ఉద్యోగులపై భవ్య యజమాన్య వేధింపులు శోకాజు నోటీసులు సస్పెండ్ చర్యలు నిలుపుదళ చేయాలని రద్దు చేసిన 15 క్యాజువల్ లీవ్లను తక్షణమే పునరుద్ధరించాలని ఐదేళ్ల కాలపరిమితి చేసుకున్న 1ఉ4 వాహన డ్రైవర్లకు నూతన స్లాబ్ ప్రకారం వేతనాలు చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 7 ప్రకారం డేటా ఎంట్రీ ఆపరేటర్లకు 18500 వేతనం చెల్లించాలని, తొలగించిన బఫర్ సిబ్బందిని పునరుద్ధరించాలని, ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందం మేరకు తక్షణం అదనపు సిబ్బందిని నియమించాలని పలు డిమాండ్లు 18 డిమాండ్లతో కూడిన కరపత్రాన్ని విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కోట్ల పవన్ కుమార్,సి.పి.యం నాయకులు సీసం సురేష్, ట్రెజరర్ వరప్రసాద్, నవీన్ కుమార్, పోశయ్య రవ్వ శశి ప్రకాష్ లక్ష్మ, గూటాల ఏసు రాజు , మనోజ్, తదితరులు పాల్గొన్నారు.




## రెడ్డి సంక్షమ సమాఖ్య క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

### -అధ్యక్షులు విజయ భాస్కర్ రెడ్డి

**టి మీడియా , జనవరి6 ,పినపాక:** మండలంలో రెడ్డి సంక్షమ సమాఖ్య, అభివృద్ధి, సంక్షమానికి కృషి చేస్తామని, సంఘం మండల అధ్యక్షులు నాసిరెడ్డి విజ యభాస్కర్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం సమాఖ్య రూపొందించిన నూతన సంవత్సర 2026 క్యాలెండర్, డైరీని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. అందరికీ నూతన సంవత్సరంలో మంచి జరగాలని ఆకాంక్షంచారు. త్వరలోనే మండల కేంద్రంలో రెడ్డి సంక్షమ సమాఖ్య భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామని ఆయన పేర్కొన్నారు. రెడ్డి కులస్తుల సంక్ష మానికి ఐక్యంగా పోరాడాలని, సంఘం అభివృద్ధిలో ప్రతి ఒక్కరు సహాయ, సహకారం అందించేలా చూడాలన్నారు.ఆపదలో ఉన్న కులస్తులను ఆదుకోవాలని పేర్కొన్నారు. ఏదైనా సమస్య ఏర్పడి నప్పుడు అందరూ కలిసికట్టుగా ఉండి పరిష్క రించుకోవాలని సూచించారు. అనంతరం ముఖ్య అతిధులను సంక్షమ సమాఖ్య పక్షన శాలువాలతో సన్మానించి, జ్ఞాపికలు అందించారు. ఈ కార్యక్రమంలోరెడ్డి సంక్షమ సమాఖ్య గౌరవ అధ్యక్షులు ముల్లంగి శివారెడ్డి, ఉడుముల తిరుపతిరె డ్డి, సిరపు గణేశ్ రెడ్డి,సామా శ్రీనివాసరెడ్డి, ఆలేటి అశోక్ రెడ్డి, గాయం అవినాష్ రెడ్డి, శ్యామల అశోక్ రెడ్డి,సురేందర్ రెడ్డి, బద్దం శ్రీనివాస్ రెడ్డి, గ్యాస్ కొండారెడ్డి,కోటా రాము,బంకు శ్రీనివాస్ రెడ్డి, ఆదిరెడ్డి,ఆది నారాయణ రెడ్డి, రెడ్డెం శంకర్ రెడ్డి, శ్యామ ల రామిరెడ్డి, ఈశ్వర్ రెడ్డి, ఆవుల ప్రతా పరెడ్డి, యాకూబ్ రెడ్డి పాల్గొన్నారు.

## సురక్షత ప్రయాణం - అందరి బాధ్యత

### -జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.రాజేందర్

**టీ మీడియా,జనవరి6,భద్రాద్రి కొత్తగూడెం :**ప్రజల్లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించి, రోడ్డు ప్రమాదాలను అరికట్టడమే లక్ష్యంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, భద్రాద్రి కొత్తగూడెం ఆధ్వర్యంలో 'రోడ్డు భద్రతా అభియాన్ణ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ



సందర్భంగ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ అవగాహన ర్యాలీని కోర్టు ప్రాంగణం నుండి పోస్ట్ ఆఫీస్ సెంటర్ వరకు ప్రారంభించారు.ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ ధరించాలని, ఇది కేవలం జరిమానాల కోసం కాదని, ప్రాణ రక్షణ కోసమని స్పష్టం చేశారు. అతివేగం మరియు నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్ల ఎంతో మంది యువత ప్రాణాలు కోల్పోతున్నారని, మద్యం సేవించి వాహనాలు నడపడం నేరమని హెచ్చరించారు. ఈ ప్రచారంలో భాగంగా వారం రోజుల పాటు పాఠశాలలు, కళాశాలలు మరియు ప్రధాన కూడళ్లలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.‹ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను స్వచ్ఛందంగా పాటించినప్పుడే ప్రమాద రహిత సమాజం సాధ్యమవుతుందని అన్నారు.మీ గమ్యాన్ని సురక్షతంగా చేరుకోవడమే మీ కుటుంబానికి మీరు ఇచ్చే అతిపెద్ద కానుక‹ అని న్యాయమూర్తి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి.పురుషోత్తం రావు, నిరంజన్ రావు, పావని, పి.పి రాజారావు, ట్రాఫిక్ ఎస్.ఐ గడ్డం ప్రవీణ్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్, ట్రాఫిక్ కానిస్టేబుల్స్, పారా లీగల్ వాలంటీర్స్ బిక్షమయ్య జానకిరామ్, రాజమణి, షాహిన్, వీరభద్రం తదితర పారా లీగల్ వాలంటీర్స్ మరియు కోర్ట్ సిబ్బంది, ట్రాఫిక్ పాల్గొన్నారు.



## అంగన్వాడీలే బాలల భవిష్యత్తుకు పునాది

### - సర్పంచ్ బొమ్మకంటి వంశావతి

**టి మీడియా , జనవరి6 ,వెంకటాపూర్:** అంగన్వాడీ కేంద్రాలే బాలల భవిష్యత్తుకు పునాది అని లక్ష్మదేవిపేట గ్రామ సర్పంచ్ బొమ్మకంటి వంశావతి అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని లక్ష్మదేవిపేట గ్రామం రాజేశ్వరరావుపల్లి అంగన్వాడీ కేంద్రంలో టీచర్ కొండ మాధవి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అంగన్వాడీ పిల్లలకు యూనిఫాంలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలు, చిన్నారులకు పౌష్టికాహారం అందిస్తూ వారి శారీరక, మానసిక వికాసానికి కృషి జరుగుతోందని తెలిపారు.అంగన్వాడీ కేంద్రాల పటిష్ట నిర్వహణ కోసం మంత్రి సీతక్క ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని పేర్కొన్నారు. అనంతరం ఉపసర్పంచ్ కొండ తిరుపతిలు మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ పిల్లల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అనంతరం అంగన్వాడీ టీచర్ మాధవి సర్పంచ్, ఉపసర్పంచ్ లను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వినయ్, లీలా, గన్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## చైనా మాంజాపై

మారకూడదన్నారు.చైనీస్ మాంజా పర్యావరణానికి తీవ్ర హాని కలిగిస్తుందని తెలిపారు.ఇది మట్టిలో కలిసిపోక ఏళ్ల తరబడి అలాగే ఉండిపోతుందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ చట్టం-1986 ప్రకారం ప్రభుత్వం చైనీస్ మాంజా తయారీ,విక్రయం,నిల్వ,వినియోగంపై పూర్తిస్థాయి నిషేధం విధించడం జరిగిందని సూచించారు.ఈ నిషేధాన్ని కఠినంగా అమలు చేసేందుకు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు గారి ఆదేశాలతో భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసినామని తెలిపారు.భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా అన్ని గాలి పటాల విక్రయ కేంద్రాలు,చిన్న కిరాణా దుకాణాలు,అనుమానిత గోదాములపై జజూ మరియు స్థానిక పోలీసులతో సంయుక్తంగా ఆకస్మిక దాడులు నిర్వహిస్తామని అన్నారు.కేవలం విక్రయదారులే కాకుండా,ఇతర రాష్ట్రాల నుంచి భద్రాచలానికి అక్రమంగా ఈ నిషేధిత మాంజాను రవాణా చేస్తున్న ట్రాన్స్‌పోర్ట్ ఏజెన్సీలు,పార్శిల్ సర్వీసులపైనా నిఘా పెంచామని,వారి ప్రమేయం ఉన్నట్లు తేలితే ఏజెన్సీ యజమానులపైనా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లల విషయంలో బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.చైనీస్ మాంజాలో ప్లాస్టిక్,ఇతర సింథటిక్ పదార్థాలతో పాటు గాజు పెంకుల మిశ్రమం పూతగా ఉంటుందని,దీని వల్ల ద్విచక్ర వాహనదారుల మెడలు తెగిపోవడంతో పాటు,పిల్లల వేళ్లు తెగిపోయే ప్రమాదం ఉందని అన్నారు.అంతేకాకుండా,ఇందులో ఉండే మెటాలిక్ పదార్థాల వల్ల విద్యుత్ తీగలకు తగిలినప్పుడు షాక్ కొట్టి పిల్లలు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు.పట్టణ పౌరులు కూడా సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని పోలీస్ శాఖ తరపున విజ్ఞప్తి చేశారు.తమ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా గుట్టుచప్పుడు కాకుండా నిషేధిత చైనీస్ మాంజా విక్రయిస్తున్నట్లు లేదా నిల్వ చేసినట్లు గమనిస్తే వెంటనే డయల్ 100కు ఫోన్ చేసి గానీ,ఏఎస్పీ కార్యాలయ ఫోన్ నంబరు 8712682104 కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## వామ్మో అజీజ్ గల్లీ

ఇల్లీగల్ అని ఇప్పటికే మున్సిపల్ వద్ద పిర్యాదు లు ఉన్నాయి. జిల్లా వ్యాపితంగా నకిలీ టి పొడి సర్ఫారా డిలర్ అయిన ఇతని వ్యాపారం రోజు వారి లక్షల్లో ఉంటుంది.కనీసం ట్రేడ్ లైసెన్స్ కూడా ఇతనికి లేదు.ఇతర అనుమతులు అసలు లేవు.అజీజ్ గల్లీలో రిటైల్ దుకాణం కూడా ఉంది.పాత మున్సిపల్ ప్రక్కన ఒక నిర్మాణంలో ఎటువంటి ఫైర్ సేఫ్టీ పరిక రాలు లేని చోట్ల రాజస్థాన్ కి చెందిన మరో వ్యక్తి అజీజ్ గల్లీ లో ఉన్న తన హెూల్ సెల్ షాప్‌కి అంబందంగా ఏకంగా ఎలక్ట్రి కల్ గౌడన్ నిర్వహిస్తూ జిల్లా మొత్తం సర్ఫరాచేస్తున్నారు.ఇటువంటి వి నగరం లో 50 వరకు అనుమతి లేని గౌడాన్లు ఉన్నాయి. (మరి కొన్ని వివరాలు మరో కథనంలో)